17 వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 29 డిసెంబర్ 2023 : పేజీలు 11

## ఏజెన్సీ కార్యాలయాల ముందు

# జనం బారులు





హయత్ నగర్, మేజర్ న్యూస్:

గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల ముందు జనం బారులు తీరుతున్నారు. గ్యాస్ కనెక్షన్ ఉన్నవారు కేవైసీ చేసుకునేందుకు వివిధ కంపెనీల గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ల ముందు పెద్ద ఎత్తున క్యూలైన్లు కడుతున్నారు. గురువారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత కమాన్ వద్ద ఉన్న ఓ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ముందు జనం ఇలా రోడ్డుపై క్యూలైన్ కట్టి కనిపించారు. ఓ వైపు జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనులు జరుగుతుండడంతో, సింగిల్ రోడ్డు గుండానే వాహనాలు వెళ్తూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండగా, ఏజెన్సీ కార్యాలయం ముందు ఇలా జనం బారులు తీరడంతో మరింత రద్దీగా మారుతున్నది.

## పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థిని

# భారీ మెజార్టీతో గెలిపించాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆరు గ్యారంటీలు పక్కా.. 9 ఏళ్లలో ఒక్క దరఖాస్తు దిక్కులేదు..
- కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు గంధం రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రానున్న పార్లమెంటు ఎన్నికల్లో స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిపించి, రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి చెందిన గంధం రాజు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పంచిన భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుదని తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్ కార్డుకు దరఖాస్తు తీసుకోవాలని మండిపడ్డారు. మిగతా 2లో

## బిఎన్‌రెడ్డినగర్ థీమ్ పార్క్ పనుల్లో వేగం పెంచాలి

- త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి థీమ్ పార్క్
- పార్క్‌లో అద్భుతమైన బుద్దుడి విగ్రహం, గార్డెన్
- బిఎన్‌రెడ్డినగర్‌లో థీమ్ పార్క్ పనులను పరిశీలనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్–3లో ఒక కోటి ఇరవై అయిదు లక్షల రూపాయల వ్యయంతో హెచ్.ఎం.డి.ఎ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న థీమ్ పార్క్ పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఎకరం స్థలంలో అద్భుతమైన థీమ్ పార్క్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో అధ్భుతమైన బుద్దుడి విగ్రహంతో పాటు యోగ చేసుకోవడానికి స్థలం, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే పార్క్, వాకింగ్ ట్రాక్, అధ్భుతమైన గార్డెన్ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 50 శాతంపనులు పూర్తయ్యాయన్నారు. పనుల్లో వేగం పెంచి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మిగతా 2లో

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అభయహస్తం పథకాల్లో పూర్తి లబ్ది

-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రజా పాలన కార్యక్రమంలో ఏలాంటి పైరవీలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అభయహస్తం పథకాల్లో పూర్తి లబ్ది చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి,హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం బంజారహిల్స్‌లోని వార్డు ఆఫీస్‌వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురువారంనుంచి,జనవరి,6వ తేదినుంచి అభయహస్తంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని,ప్రజలకు ఏలాంటి అనుమానాలు సందేహాలు ఉన్న అధికారులను అడగాలని,ఏలాంటి ఆధా రాలు లేకున్నా దరఖాస్తులను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణ యం తీసుకుందన్నారు. కొత్త రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పదేళ్ళ తర్వాత అధికారం ఇచ్చారని,ఇచ్చిన హామీల మేరకు అమలు చేయుటకు ప్రజలవద్దకు పాలన పేరుతో బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హతను బట్టి లబ్ది జరుగు తుందని, ఏలాంటి పైరవీలకు తావులేదని ఏలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు దరఖాస్తులు తీసుకుంటారని,ఆరు గ్యారంటీలతోపాటు మిగతా సమస్యలపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. హైదరాబాద్ నగరంలో 150 వార్డులకుగాను నాలుగు లొకేషన్లలో మొత్తం 600 కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,హైదరాబాద్ నగరం ఆదర్శంగా ఉండేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను కోరారు. ప్రజాస్వామ్యంలో అధికారం మారడం సహసమని ఆయన తెలిపారు. మిగతా 2లో

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అభయహస్తం పథకాల్లో పూర్తి లబ్ధి

**మొదటిపేజీ తరువాయి...** గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రసంగిస్తూ జిహెచ్ఎంసి నుంచి కొత్త ప్రభుత్వానికి అన్ని విషయాల్లో పూర్తి సహకారం ఉంటుందని,ప్రజా పాలన ఎంతో మంచి కార్యక్రమం అయినందున,అన్ని పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేయాలన్నారు. అనుమానాలను పూర్తిగా నివృత్తి చేస్తూ ప్రజల్లోకి వెళ్ళాలని అనుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఖైరతాబాద్ ఏమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలును 100 రోజుల్లో పూర్తి చేయాలని,అభయహస్తం దరఖాస్తులో రేషన్ కార్డులు లేదని గత ప్రభుత్వ కాలంలో గృహలక్ష్మి పథకంకింద 3ఏవల మందికి మూడు లక్షల చొప్పున మంజూరు కాగా, ఏన్నికల కోడ్ ఉన్నందున లబ్దిదారులకు చెక్కులను అందించలేకపోయినట్లు ఆయన చెప్పారు. నూతన ప్రభుత్వం ఈ పథకానికి అదనంగా మరో రెండు లక్షలు మంజూరు చేస్తు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి ప్రసంగిస్తూ ప్రతి దరఖాస్తుకు రేషన్‌కార్డు ముఖ్యం కాదని, రేషన్ కార్డుల జారీపై రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో అందరు భాగస్వామ్యంఅయి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బల్దియా జోనల్ కమీషనర్ వేంకటేష్ ధాత్రే,కాలుష్య నియంత్రణ బోర్డు సెక్రెటరి మెంబర్ కృష్ణ ఆదిత్య,డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి,ఎస్.ఈ. రత్నాకర్, ఈ.ఈ. విజయసాయిరెడ్డి,ఏ.ఎం. అండ్ డి.హెచ్.ఓ. తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ఇంకుబేటర్స్ అవార్డు అందుకున్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలకు, నూతన ఆవిష్క రణలకు అండగా నిలిచిన సెయింట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ , కింగ్ కోటికు ఉస్మానియా యూనివర్సిటీ ప్రవేశపెట్టిన మొదటి ఇంకు బేటర్స్ అవార్డును గురువారం అందజేశారు. కళాశాలకు చెందిన ఇన్నోవేషన్, ఎంటర్ ప్యూనర్ షిప్ హెడ్ డాక్టర్ . ఏ ఎన్ పి పి అనంతలక్ష్మి ఉస్మానియా యూనివర్సిటీలోని ఉస్మానియా టెక్నో బిజినెస్ ఇంకుబేటర్ ( ఓ బి ఐ )లో జరిగిన తెలంగాణ ఇంకు బేయర్స్ మరియు యాక్సిలేరేటర్ సదస్సులో ఈ అవార్డును అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనీ కళాశాలలో సెయింట్ జోసెఫ్ మొదటి ఇంకు బేషన్ సెంటర్ ను, టెక్నో ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెంటర్ పేరిట స్థాపించడమే కాకుండా, కొత్త కొత్త ఇన్నోవేషన్స్ కు వారధిగా నిలుస్తున్న సెయింట్ జోసెఫ్ కళాశాలను ఈ సందర్భంగా సదస్సుకు విచ్చేసిన ముఖ్య అతిథులు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డి రవీందర్, రిజిస్టర్ ప్రొఫెసర్ పి లక్ష్మీనారాయణ, ఐఏఎస్ బి వెంకటేశం, సీఈవో ఆఫీజ్ భాష , ప్రొఫెసర్ ఈ విద్యాసాగర్ లు అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీ స్థాపించిన మొట్టమొదటి ఇంకుబేటర్స్ అవార్డు తమ కళాశాలకు రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఎంటర్ ఫ్యునర్స్, ఇన్నోవేషన్ లలో మా బాధ్యతలను ఈ అవార్డు మరింతగా పెంచిందని కళాశాల ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ ఆంథోనీ సగయరాజా, కరస్పాండెంట్ కే . మర్రెడ్డి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అవార్డు తమకు దక్కడం లో సీఈవో ఆఫీజ్ భాష ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు.అవార్డును అందుకున్న ఇన్నోవేషన్ మరియు ఇంట్రప్రినర్షిప్ హెడ్ డాక్టర్ ఏ ఎన్ పి పి అనంతలక్ష్మి ఈ సందర్భంగా అభినందించారు.

### అల్లాపూర్ డివిజన్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజి ముఖ్య మంత్రి వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయ కులు సి.సుంకన్న, రాజారావు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుంనది అన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకం, గృహలక్ష్మి పథకం, చే యూత పథకలాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా రాష్ట్ర డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అభయహస్తంలో భాగంగా దరఖాస్తులు స్వీరణ జురుగుతుందని ప్రతిఒక్కరు ధరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమలో సీనియర్ నాయకులు సి.సుంకన్న, రాజా రావు, డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ నరసింహా యాదవ్, యూత్ ప్రసిడెంట్ పల్లపు వేణు, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, ఆదిరెడ్డి, కననయ్య, మెయి నుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొ న్నారు.

### జోరుగా సాగిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ

**ప్రారంభించిన కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం లోని ఐదు గ్యారంటీలకు అర్హులైన వారు అప్లై చేసుకోవాలని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం డివిజన్లోని విటల్వాడి, సంషీర్బాగ్ ,గాంధీ కుటీర్, సంజయ్ గాంధీనగర్ బస్తీ కమ్యూనిటీ హాల్లో వినతి పత్రాల స్వీకరణ ప్రారంభించారు. అనంతరం డివిజన్లోని నాలుగు కేంద్రాలను కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులను అప్లికేషన్ ఫారంస్ ను ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫారమ్స్ అందని లబ్ధిదారులు సెంటర్కు వచ్చి పలు కేంద్రాల్లో ఆందోళన చేశారు. వీరందరికీ అధికారులు ఎప్పటికప్పుడు వినతి పత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ఈ దరఖాస్తుల స్వీకరణ నేటి నుంచి వచ్చే నెల ఆరో తారీకు వరకు అధికారులు స్వీకరించనున్నారని ప్రజలకు తెలిపారు. అనంతరం కూడా ప్రభుత్వ ఆఫీసుల్లో అందచేయవచ్చని ప్రజలకు చెప్పారు. ఈ కేంద్రాలు ఉదయము నుంచి సాయంత్రం వరకు ఉంటుందందున, ప్రజల సౌకర్యార్థం కనీస వసతులను కేంద్రాలలో కల్పించాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు యాదగిరి, గణేష్ ,రాజేందర్ ,ప్రసాద్, మహేష్ ,అనిల్, శేఖర్, హితేష్, అఖిల్, అలీ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థిని

## భారీ మెజార్టీతో గెలిపించాలి





**మొదటిపేజీ తరువాయి...** ప్రజలు ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన మొదలైందని తాము మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరోగ్యారంటీలను అమలు చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పథకాలను ప్రజల వద్దకే తీసుకుని వెళ్లే దిశగా నేటి నుంచి దరఖాస్తులు సైతం స్వీకరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో సైతం సముచిత స్థానాలను కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పాలన కొనసాగిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ది ప్రజల ప్రభుత్వం అని దొరల ప్రభుత్వం కానేకాదని స్పష్టం చేశారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు నిధులు నియామకాలు పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో ఉచిత బస్సు అమలు చేశామని తెలిపారు. అదేవిధంగా 10 లక్షల కి రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ , సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, సేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కరుణాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### బిఎన్‌రెడ్డినగర్ థీమ్ పార్క్ పనుల్లో వేగం పెంచాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ అద్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటి సభ్యులు అనిల్‌చౌదరి, మునగాల రాఘవేందర్‌రావు, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరావునగర్‌లో ప్రజా పాలన

**-కేంద్రాలను పరిశీలించిన కార్పొరేటర్ దేదీప్య**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని 99 వార్డు కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ గురువారం ప్రారంభించారు. అనంతరం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన (జవహర్‌నగర్ సాంఘిక సంక్షేమ వసతి గృహం, మధురానగర్ కమ్యూనిటీ హాల్, కళ్యాణ్‌నగర్ వెంచర్-1) ప్రజా పాలన కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులు, సిబ్బందితో మాట్లాడి ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్, నాయకులు శ్యామ్‌రావు, ఆంజనేయులు యాదవ్, పవన్, పూజారి బాల్‌రాజ్, సుశీల్, అర్జున్, బాలు రజక, రాజు రజక తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :గౌరవనీయులు కీర్తిశేషులు శ్రీ పి జనార్దన్ రెడ్డి(ఎం.ఎల్.ఏ ఖైరతాబాద్ నియోజకవర్గము మరియు మాజీ సి. ఎల్. పి. నాయకులు) గారి వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఐమాక్స్ థియేటర్ మరియు అంబేద్కర్ విగ్రహము పక్కన గల పార్కింగ్ ప్రాంతంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్ ) గారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంపు తో పాటు సంస్మరణ సభ నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ గారితో పాటు మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పి జె ఆర్ గారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పి జనార్దన్ రెడ్డి గారి తో వారికి ఉన్న అనుబంధాన్ని, పేదలకు చేసిన సేవలను కొనియాడి ఘనంగా నివాళులర్పించడం జరిగింది

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

## -అందే విధంగా చూడండి బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రతి ఇంటా సంక్షేమం, ప్రతి పథకం ప్రజా పక్షం..కాంగ్రెస్ పార్టీ తోనే పేదోడి ఇంటా వెలుగులు నిండాళని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం భరత్ నగర్ లోని పార్కులో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డితో కలిసి సందర్శించారు. అక్కడ ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు ఫారాలు కూకట్ పల్లి జిహెచ్ఎంసి అధికారులు సరిగా పంపించలేదని బండి రమేష్ దృాష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే వార్డ్ కార్యాలయంలో కూర్చుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులతో తాను మాట్లాడతానని వారికి బండి రమేష్ సర్ది చెప్పారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై మహిళలకు వివరించారు..28 డిసెంబర్ 2023 నుండి 6 జనవరి 2024 వరకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు.దరఖాస్తులను అధికారులే ఉచితంగా అందజేస్తారు. ఒక్కరు కూడా ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు తీసుకున్నట్లుగా ఉంటే తమ దృాష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని, ప్రతి కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలని పిలువుని చ్చారు.ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలన కార్యక్రమం నేటి నుంచి జనవరి 6 వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృాషి చేయాలన్నారు. ప్రజల నుంచి మహాలక్ష్మి, అభయ హస్తం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృాహజ్యోతి,చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, అర్హులైన లబ్ధిదారులందరు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు శెట్టి దినేష్ కుమార్, పి నాగిరెడ్డి, నేటి శ్యాంసుందర్, సతీష్ రెడ్డి, తూము వేణు , కుక్కల రమేష్, రాజేష్, అశోక్, ప్రకాష్ ,శేఖర్ గౌడ్, సునీల్, బుచ్చు బాబు, రాజేష్ , శ్రీనివాస్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి, ప్రకాష్ ,రాజవుత్, తదితరులు పాల్గొన్నారు.

### కలకత్తాలో జరుగుతున్న అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య సమావేశంలో పాల్గొంటున్న ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య సమావేశం ఈనెల 28నుంచి 30వ తేదివరకు కలకత్తా నగరంలో నిర్వహిస్తున్నందున , ఈ సమావేశానికి నగరంనుంచి టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ పాల్గొంటున్నందుకు జిల్లా కార్యవర్గం ప్రత్యేకంగా ముజీబ్‌హుస్సేనికి శుభకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఉద్యోగుల ఆకాంక్ష మేరకు డా. ముజీబ్‌హుస్సేనీ తమ అమూల్యమైన సమయాన్ని ఏల్లప్పుడు ఉద్యోగుల శ్రేయస్సు గురించి కేటాయిస్తున్నందుకు జిల్లా ఉద్యోగులు శిరస్సువంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ కలకత్తాలో జరుగుతున్న సమావేశంలో ప్రధానంగా కాంట్రీబ్యూటరీ పెన్షన్ రద్దు,తెలంగాణ రాష్ట్రం ఉద్యోగుల హెల్త్ కార్డు అమలు,ఆదాయపు పరిమితి పెంపు,కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్దీకరణ అంశాలపై ప్రత్యేకంగా చర్చిస్తున్నట్లు ఆయన తెలిపారు.

### నందనవనం వార్డు కార్యాలయంలో ప్రజా పాలనకు అనుహ్యాస్పందన



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ నందనవనం వార్డు కార్యాలయంలో మున్సిపల్ అధికారి విగ్నేశ్వర్ సమక్షంలో కాంగ్రెస్స్ ప్రభుత్వం చేపట్టిన ప్రజల పాలన కార్యక్రమము గురువారం చేపట్టారు. నందనవనం పరిసర కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంబంధిత పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో జనవరి 6 వరకు ప్రత్యేక కౌంటర్లు ఉంటాయని, అర్హులైన ప్రతి ఒక్కరు సమన్వయం పాటించి సిబ్బంది సూచనలను పాటిస్తూ తమ యొక్క పాత్రాలను సమర్పించాలని కోరారు.తెల్ల రేషన్ కార్డ్ ఉన్న వారు అప్లై చేసుకోవచ్చని ప్రభుత్వం చేస్తున్న పనులకు ప్రజలు అందరూ సహకరించాలని ఆయన అన్నారు. మొదటి రోజు కావడం వల్ల ప్రజలు అధిక సంఖ్యలో రావచ్చని ముందస్తుగా పోలీస్ భద్రతను కల్పించి ప్రతి ఒక్కరిని క్రమ పద్ధతిలో వచ్చే విధంగా చర్యలు చేపట్టారు.

### మధురానగర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాగంటి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు రూపొందించిన 2024 సంవత్సర నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ వాసులకు నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి కాలంతో పాటు పరుగెడుతుంటాడని, ఈ క్రమంలో మానవ జీవితంలో కాలమానినికి (క్యాలెండ ర్‌కు) ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ముఖ్యంగా మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు ప్రతియేటా రూపొందించే క్యాలెండర్ ఎంతో సమయోచితంగా ఉంటుందని ప్రశంసించారు. కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యవిజయ్, మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి నాయకులు కళ్యాణ్‌చక్రవర్తి, సత్యనారాయణరాజు, రాజన్, సుగుణ, విశ్వప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ .. ప్రజా నాయకుడు స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి 16 వ వర్ధంతిని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని శాస్త్రీనగర్ బస్తీ అధ్యక్ష్యుడు నర్సింగ్ రావు మరియు జ్యోతి బాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష్యులు డి. సంజీవ పీజేఆర్ చిత్ర పఠానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, హరికృష్ణ, శ్రావణ్, బాలసూర్య, సాయికృష్ణ , బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్‌కు ఘన నివాళులు



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. ప్రజా నాయకుడు స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు గురువారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తన కార్యాలయంలో పీజేఆర్ చిత్ర పఠానికి పుష్పాలతో నివాళులు అర్పించి తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అలాగే కార్మికుల శ్రయస్సు మేరకు ఆయన చేసిన పోరాటలను గుర్తు చేశారు. అనంతరం డివిజన్ పరిధిలోని రహ్మత్‌నగర్ చౌరస్తా, పీజేఆర్ టెంపుల్, రాజీవ్‌గాంధీనగర్, శివగంగానగర్ తదితర బస్తీలలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో సీఎన్.రెడ్డి కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భావాని శంకర్‌తో కలిసి పీజేఆర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్, అడువయ్య, ఎత్తరి అంతయ్య, మన్సూర్, శ్రీనివాస్, షరీఫ్, ముబిన్, శాంతకుమార్, ఇక్బాల్, గ్యార నాగరాజు, దేవేందర్, మేఘన పద్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### బిఎన్‌రెడ్డినగర్‌లో ఆరు గ్యారంటీల దరఖాస్తులు అందజేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లలో దరఖాస్తులు తీసుకొని వాటిని పూర్తి చేసి సిబ్బందికి అందజేయాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని పలు కేంద్రాలను ఆయన సందర్శించి లబ్దిదారులకు దరఖాస్తులు అందజేశారు. ప్రభుత్వ పథకాలకు సంబందించి దరఖాస్తు కేంద్రాల వద్దకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తు కేంద్రాల వద్ద సరిపడా అప్లికేషన్ ఫామ్స్ అందుబాటులో ఉంచాలన్నారు. డివిజన్ పరిధిలోని నాగార్జున స్కూల్ ఎదురుగా ఉన్న భవనం, సచివాలయనగర్ రెడ్ వాటర్ ట్యాంక్ వెనుక ఉన్న వార్డు కార్యాలయం, సాహెబ్‌నగర్ కమ్యూనిటీ హాల్ , సాగర్ కాంప్లెక్స్‌లోని బస్తీ దవాఖాన లో ఏర్పాటు చేసిన కేంద్రాలలో కాలనీల వాసులు ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని ఈసందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలియజేశారు.

### ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడంతో సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ పలు సెంటర్లలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఐదు డివిజన్లలో డివిజన్‌కు నాలుగు సెంటర్లు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్ల దగ్గరికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి సెంటర్కు వెళ్లి అధికారులతో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీల పథకాలు : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చూస్తానని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో గల గచ్చిబౌలి డివిజన్ వార్డ్ కార్యాలయం, ఖాజాగూడ జి.హెచ్.ఎం.సి ఇండోర్ స్టేడియం, నల్లగండ్ల మహిళ భవన్,రాయదుర్గం వార్డ్ కార్యాలయాల్లో లబ్దిదారుల నుండి దరఖాస్తులు తీసుకున్నారు.గౌలిదొడ్డి కేంద్రం లో శేరిలింగంపల్లి ఇంచార్జి విజయేందిర బోయి ఐఏఎస్, రహదారులు, మార్గాలు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి తో కలిసి కేంద్రాలను పరిశీలించి, ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి జనవరి 6 2024 తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ప్రజల నుంచి మహాలక్ష్మి,అభయ హస్తం,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని,రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేస్తారు తెలిపారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని,అర్హులైన లబ్ధిదారులందరు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి,డీఈ విశాలాక్షి,సెక్షన్ ఆఫీసర్ రవీందర్ బాబు, ఏఈ మీనా,ఏఈ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, సీనియర్ నాయకులు శ్రీ రాములు,కిషన్ సింగ్, వెంకటేష్, మన్నే సురేష్, శ్రీను, రాజు, యాదయ్య, చిన్న,మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి తేజస్ రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచి గోల్డ్ మెడలు సాధించి జాతీయస్థాయిలోకి అర్హత సాధించాడు. .అదేవిధంగా హెచ్ఐఎల్ స్కూల్ విద్యార్థి అయిన శ్రీకృష్ణ యోగాలో సిబిఎస్సి తమిళనాడులో నిర్వహించిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయిలోకి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించి సత్కరించారు. విద్యార్థుల్ని తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారు రాష్ట్రానికి.. దేశానికి మంచి పేరు తీసుకొస్తారని అన్నారు. క్రీడలకు సంబంధించి కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రత్యేక శ్రద్ధలు కూడా తీసుకున్నామని అన్నారు అనేక ఇండోర్ స్టేడియంలు.. పార్కులు స్విమ్మింగ్ పూల్స్ వంటి వి నిర్మించామని అన్నారు. ఇవన్నీ ప్రజలు ఉపయోగించుకుని ఆరోగ్యంతో పాటు విద్యార్థులను ప్రోత్సహించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్రజాపాలన నమోదు కేంద్రాలను సందర్శించిన కార్పొరేటర్ శ్వేత



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించిన ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి. గురువారం నిర్వహించిన ప్రజా పాలన మొదటి రోజు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి డివిజన్లోని ప్రజా పాలన నమోదు కేంద్రాలను పర్యటించారు. డివిజన్లోని ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాల్సిందిగా సూచించడం జరిగింది. నమోదు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాల్సిందిగా ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# ప్రజాపాలనలో అర్హులందరికీ ఆరు గ్యారంటీల పథకాలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అర్హులందరికీ ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. గురువారం వార్డు కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన లబ్దిదారులు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులు దరఖాస్తులు సమర్పించే సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు అందించాలన్నారు. రేషన్ కార్డు లేకున్నా ఆధార్ కార్డు అందించాలన్నారు. దరఖాస్తులు సమర్పించిన వారు రశీదులు పొందాలన్నారు. నేటి డిసెంబర్, 2023 నుండి 6 జనవరి, 2024 తేదీ వరకు డివిజన్ లో ఏర్పాటుచేసిన కేంద్రాలలో దరఖాస్తులను స్వీకరించాలని రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, సంబంధిత అధికారులకు రాగం ఆదేశించారు.

# కూకట్ పల్లిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రేస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాజి సీఎల్పీ నాయకులు స్వర్గీయ పి. జనార్ధనరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు టీ. ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి ఫణింద్ర, యూత్ కాంగ్రేస్ నాయకులు రాజేష్ గౌడ్, గంధం రాజు, వరలక్ష్మి, నళినికాంత్, మల్లి తదితరులు పాల్గున్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరి సమన్వయంతో విజయవంతం చేయాలి : చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరి సమన్వయంతో విజయవంతం చేయాలని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులకు అందజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లోని పలు వార్డులలో తెలంగాణ ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలో దుండిగల్ పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన ధరఖస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత స్వామి, శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ, నాయకులు నందు, రాము, వెరేష్, సురేష్, కుమార్, శ్రీనివాస్, సతీష్, ప్రేమేష్, ప్రకాష్, మునిసిపల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం పథకాలకు సంబంధించి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టిన అభయహస్తం పథకాలను ప్రజా పాలన కార్యక్రమంద్వారా ప్రజలచెంతకు తీసుకువచ్చేందుకు గురువారంనుంచి ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమంలో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పాల్గొని స్థానిక ప్రజలకు అభయహస్తం పథకంకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కార్వాన్ సర్కిల్ డి.ఎం.సి.,గోల్కొండ తహసిల్దార్ దండు అహల్యతోపాటు పలువురు కార్పొరేటర్లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం పథకాలకు ప్రజలనుంచి విశేష ఆదరణ-శోభ పాండే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందని,ప్రజలచెంతకే సంబంధిత అధికారులను తీసుకువచ్చి,ప్రజలనుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింని టి.పి.సి. సి.మహిళా విభాగం సీనియర్ నాయకురాలు శోభ పాండే అన్నారు. గురువారం లంగర్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శోభ పాండే మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పాలన అంతా అవినీతి, లంచగొండితనం,స్కామ్‌లు చోటుచేసుకున్నాయని,మాజీ సి.ఎం. కె.సి.ఆర్. రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంఅంటూ లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి వేసిన ఘనతకూడ ఆయనకే దక్కిందని ఆమె విమర్శించారు. అభయహస్తం పథకంలో పేర్కొన్న ఆరు గ్యారంటీలను అమలు చేస్తే సత్తా,ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆమె చెప్పారు. బి.ఆర్.ఎస్. పాలనలో ప్రభుత్వ పథకాలు పైరవీకారులే దండుకున్నారని,అసలైన నిరుపేదలకుమాత్రం మొండిచెయ్యి చూయించారని,స్థానిక ఏమ్మెల్యేలుసైతం వారి అనుచరులకే పూర్తిగా లబ్ది చేకూర్చారని ఆమె ఏద్దేవా చేశారు.

# అర్హులందరికీ ఆరు గ్యారంటీల పథకాలు... సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్

-పేద ప్రజలందరికీ ఆరు గ్యారంటీలను అందిస్తాం - బండి రమేష్ -పేద ప్రజలందరూ ప్రజా పాలనను ఉపయోగించుకొని ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోండి - డా. సత్యం శ్రీరంగం






కూకట్ పల్లి మేజర్ న్యూస్ః ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గంలోని పలు డివిజన్లలోని ప్రాంతాల్లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోకజవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు లు ముఖ్య అతిధులుగా హాజరై కేక్ లు కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరణ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభాపక్ష నేత, మాజీ మంత్రి స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించడం ఎవరూ అనుకోలేదని, ఇది ధైర్యం కలిగిన ప్రభుత్వమని, కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీలపైనే మొదటి సంతకం చేశారని చెప్పారు. 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. నేడు మన ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని, దగాపడ్డ తెలంగాణ ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకందరికీ 6 గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి మొయిజ్, కాంగ్రెస్ కమిటీ, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్ లు డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అర్హులైనప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలి

## -కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరినారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారెంటీ లపై నిర్వహిస్తున్న దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .గురువారం డివిజన్ పరిధిలోని అనుపమ నగర్ ,అగ్రికల్చర్ కాలనీ, పిండి నారాయణరెడ్డి కాలనీ కమ్యూనిటీ హాళ్లలో మరియు నందనవనం వార్డ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తు సేకరణ కార్యక్రమాలను కార్పొరేటర్ పరిశీలించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు .దరఖాస్తులు బయట జిరాక్స్ సెంటర్లో ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని అలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి సెంటర్లో సరిపడు దరఖాస్తులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ లతోపాటు దరఖాస్తును క్లుప్తంగా పరిశీలించి అధికారులకు అందించి రిసిప్ట్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మమత, మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,రామచంద్రనాయక్ ,మణిపాల్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సోనియా గాంధీ నాయకత్వంలో అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకుపోవాలని కె.యం.ప్రతాప్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని స్థాపించి నేటికీ 138 సంవత్సరాలు పూర్తయిందని, కాంగ్రెస్ పార్టీ ఆనాడు దేశ స్వతంత్రం కోసం, దేశ నిర్మాణం కోసం ఎన్నో త్యాగాలను చేసిందన్నారు. అన్ని ప్రాంతాలను, మతాలను కులాలను కలుపుకొని పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నా చిన్నతనంలో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో కరెంట్ లేదు, తాగడానికి మంచినీరు లేదు, నడవడానికి రోడ్డు లేకుండే, ఆ పరిస్థితుల నుండి దినదినంగా దేశాన్ని అభివృద్ధి పరిచింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆనాడు ఉపాధి కల్పన కోసం హెచ్ఎంటి కంపెనీని స్థాపించడం కోసం మా యొక్క వ్యవసాయ భూమి 100 ఎకరాలను, అలాగే ఇతర రైతుల వద్ద భూములను సేకరించి ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను స్థాపించడం జరిగిందన్నారు. ఒకప్పుడు కుత్బుల్లాపూర్ చిన్న ఊరుగా ఉండేదని, ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్నదన్నారు.జమ్మూ కాశ్మీర్ గాని, తెలంగాణ గాని, దేశంలో అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరగాలనే సంకల్పంతో పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాలని, పార్టీలకు అతీతంగా ఇప్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి, అల్లా బక్ష, గరిగే రమేష్, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, మహమ్మద్ పాషా, మహమ్మద్ రషీద్, జాకీర్, శోభ, అచ్చమ్మ, శంకర్, మాధ రమేష్, అచ్చిబాబు, శరభయ్య, రంగన్న, దశరథ్, దుర్గా ప్రసాద్, మురళి, కె.వి రాజు, శ్రీనివాస్ గౌడ్ హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణవ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాలు మొదలయ్యాయి. గురువారం అభయహస్తం దరఖాస్తులను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ ప్రగతి నగర్ అంగన్వాడి స్కూల్లో స్థానిక కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోమని సిబ్బందికి కార్పొరేటర్ చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రియాంక సుమన్త్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుంచి సామయ్య, స్థానిక వార్డు సూపర్వైజర్ రమేష్, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

# బకాయిలు చెల్లించమంటే బెదిరిస్తున్నారు : బాధితుల ఆరోపణ...



సోమాజిగూడ/మేజర్ న్యూస్:కోట్ల రూపాయలతో ముడి పదార్థాలను కొనుగోలు చేసి తమ కంపెనీ ద్వారా ముడి సరుకు సప్లై చేయించుకుని ఆ తరువాత ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించమంటే బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సి పి ఎం హైదరాబాద్ కార్యదర్శి శ్రీనివాస్ తో కలిసి బాధితులు మాట్లాడారు.ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లో ఆమోద గ్రూప్ ఐరన్, స్టీల్, ( జగ్గయ్య పేట ) బెనిట్ కంపెనీ ( కడప ) లకు తమ కంపెనీల ద్వారా బొగ్గు సరఫరా చేశామని, ఐతే సదరు కంపెనీ ద్వారా నెల్లూరు కి చెందిన రమేష్ ఎంటర్ప్రైజెస్ అనే సంస్థ కు 4.9కోట్లు ,ఆమోద సంస్థ నుంచి కృష్ణపట్నం కు ట్రాన్స్పోర్ట్ చేసిన సాహితి ట్రాన్స్పోర్ట్ కు 1.9 కోట్లు బకాయిలు, అరివుల్ల ట్రాన్స్పోర్ట్ కు 61 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఐతే గత నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఆమోద సంస్థ యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తున్నదని ఆయా సంస్థల ప్రతినిధులు రమేష్,మల్లికార్జున రెడ్డి, షఫీక్ ఖాన్ లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా తమకు రావలసిన బకాయిలు రాకపోవడంతో అత్యంత దీన పరిస్థితులను తమ కుటుంబాలు ఎదుర్కొంటున్నామని, కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు.ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి కొండలరావు, డైరెక్టర్ సతీష్ వైఎస్ షర్మిలకు అత్యంత సన్నిహితులని,సతీష్ పై అనేక అవినీతి ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయని,ఆమె అండతో ఆమోద సంస్థ యాజమాన్యం తమకు రావలసిన బాకీలు ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ బాధితులు ఆరోపించారు.గతంలో తాము బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని,ఐతే బాకీలు ఇవ్వవలసిన విషయాన్ని, మీడియాలో చెప్తే ప్రాణాలు తీస్తామని ఆమోద సంస్థ యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు.కొండల రావు, సతీష్ లతో తమకు ప్రాణభయం ఉందని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.




గురువారం స్వర్గీయ పీజేఆర్ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్ లోని గూడ్స్ షెడ్ రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ . సీనియర్ నాయకులు కర్క పెంటయ్య తదితరులు పాల్గొన్నారు..

# నూతన ప్రభుత్వంలో విద్యార్ధుల ఆకాంక్షలు నెరవేరాలి

**-పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి -దేశ విద్యా రంగ పరిరక్షణకై జనవరి 12న చలో పార్లమెంట్ -వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు స్టాలిన్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశంలో విద్యా రంగ పరిరక్షణకు విద్యారంగాన్ని కాపాడాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని అందరికి విద్య, ఉపాధి కల్పించాలని జాతీయ స్థాయి మెడికల్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని జనవరి 12న దేవ వ్యాప్తంగా 16 విద్యార్థి సంగాలను కలుపుకొని చలో పార్లమెంట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు మీసాల స్టాలిన్ తెలిపారు. గురువారం విద్యార్థి నాయకులతో కలిసి ఆయన చలో పార్లమెంట్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. పసి వయస్సులోనే విధ్యార్ధుల పాఠ్య పుస్తకాలు మతోన్మాద భావజాలాలను జొప్పిస్తు విద్యా రంగాన్ని కాషాయీకరణచేస్తున్నారని, విద్యార్దుల పాఠ్య పుస్తకాలలో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి జాతీయ ఉద్యమంతో సబంధం లేని గాడ్సే, వీర సావర్కర్ చరిత్రలను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం, వాస్తు వంటి ఆశాస్త్రీయ భావజాలాలను విద్యార్దుల మెదడులో ఎక్కిస్తూ మొద్దు పరుస్తున్నారని విఇమర్శించారు. ఎన్.ఎన్.టి.వి వంటి సంస్థలను రద్దు చేయాలని జాతీయ స్థాయిపోటీ పరీక్షలను ఈ సంస్థ నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకృతమై విద్యార్దులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు కనీసం నిధులు కెటాయించడం లేదని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బహుళ జాతి కంపనీ ప్రైవేట్ యూనివర్సిటీలను ఆహ్వానిస్తు ప్రభుత్వ యూనివర్శిటీలను నీరు కార్చే కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం విద్యార్దుల ఆకాంక్షలు నెరవేర్చాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా స్టాలిన్ డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం విధ్యార్దుల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు మీసాల శివ, వేణు

## కార్వాన్-జియాగూడ డివిజన్‌లో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కార్వాన్ కాంగ్రెస్ పార్టీ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేసేందుకు శ్రీకారంచుట్టిన ఐదు గ్యారంటీ పథకాల్లో భాగంగా అభయహస్తంకు సంబంధించిన పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమానికి గురువారం కార్వాన్,జియాగూడ డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ప్రజలనుంచి విశేష స్పందన వచ్చిందని కార్వాన్ నియోజకవర్గంకు చెందిన సీనియర్ నేతలు కురకుల కృష్ణ,రాంకుమార్,గజ్రే కిషన్,గోవర్ధన్‌రెడ్డి,హబీబ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు రెండు డివిజన్లలోని కేంద్రాలను సందర్శించి,అభయహస్తం పథకాల్లో పేర్కొన్న పథకాలను అర్హులైన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని,దరఖాస్తు ఫారాలను పూర్తిచేసి, జనవరి,6వ తేదిలోగా సంబంధిత కేంద్రాల్లో అధికారులకు సమర్పించాలన్నారు.

## అభయహస్తం కార్యక్రమం ప్రారంభం



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారెంటీల దరకాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని అజారుద్దీన్ కుమారుడు మహ్మద్ అసదుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భవాని శంకర్‌తో కలిసి స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి కాంగ్రేస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకొని తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని బహుమతిగా ఇచ్చారు. గత తొమ్మిదినర యేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నాయకులు ఆస్తులు కూడపెట్టుకోవడం తప్ప సామాన్య ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలోనే కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానకి త్వరతగతిన చర్యలు తీసుకోవడం ఎంతో తృప్తిగా ఉందని తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అలాగే మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీటీఎస్ దేవాలయ హుండీ లెక్కింపు

**-నాలుగు మాసాల ఆదాయం రూ.3 లక్షల 46 వేలు**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. గడిచిన నాలుగు మాసాల్లో భక్తులు ఇక్కడి ఆలయాల సముదాయంలోని హుండీల్లో వేసిన కానుకలను లెక్కించారు. నాలుగు మాసాలకు గాను మొత్తం 3 లక్షల 46 వేల 707 రూపాయలు వచ్చినట్లు ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ చిన్న రమేష్, ఈవో జయరామయ్య తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన శిబిరాలను సందర్శించిన నవీన్ యాదవ్






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.వి.నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన ప్రజాపాలన శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా పలువురితో మాట్లాడారు. కార్యక్రమం లో నాయకులు భాను చందర్ యాదవ్, సంపత్, గొంటి సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జియాగూడలోని శ్రీరంగనాథస్వామి దేవాలయంలో ఘనంగా ముగిసిన వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవ ఉత్సవాలు ఈనెల 23వ తేదినుంచి ఈనెల 27వ తేది రాత్రి ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా బుధవారం రాత్రి దేవాలయంకు భారీ ఏత్తున వేలాది మంది భక్తులు విచ్చేసి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం ఆలయంలో నమ్మాళ్వార్ పరమ పద ఉత్సవం,రాత్రి 8.00 గంటలకు పల్లకి సేవ,రాత్రి 9.00 గంటలకు హారతి,శాత్తుమురై,వివిధ రకాల ప్రసాదముల గోష్టి,వినియోగం కార్యక్రమం ఘనంగా జరిగాయి. రాత్రి 11.00 గంటలకు రాపత్తు ఉత్సవ సమాప్తి కార్యక్రమంలో ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ముగిసినట్లు శ్రీరంగనాథస్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ శృంగారం తిరువేంగళాచార్యులు (ఎస్.టి.చారి),ఆలయ అర్చకులు శృంగారం రాజగోపాలాచార్యులు,శృంగారం శేషాచార్యులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు అన్ని విధాలుగా సహకరించిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులకు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు,సిబ్బందికి,వాంటీర్లకు,భక్తులకు తమ ఆలయం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. ఇక్కడి దేవాలయంలో జనవరి,14వ తేదిన శ్రీగోదా రంగనాథస్వామి వారికి అభిషేకం,శ్రీగోదా రంగనాథస్వామి వారి కళ్యాణోత్సవం,తీర్థ,ప్రసాద గోష్టి,జనవరి,16వ తేదిన రాత్రి శ్రీగోదా అమ్మవారి కరినోము ఉత్సవాలు, ధనుర్మాస వ్రత సమాప్తి ఉత్సవాలను ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఏటా ఆలయంలో నిర్వహించే ధనుర్మాస ఉత్సవాలను ఏవిధంగా సహకారం అందిస్తున్నారో,అదేవిధంగా జనవరి,16వ తేదివరకు ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో భక్తులందరు భారీ ఏత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 9849709427, 9440896733 అనే నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## ఎన్జీఓస్ కాలనీలో 4వ రోజు ఆలరించిన ప్రవచన సప్తాహం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారారుల అభిమాన సమాఖ్య సహకారంతో ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ చంద్రకళా వేదికపై బుధవారం సాయంత్రం 4వ రోజు భక్త ప్రహ్లాద ప్రవచన సప్తాహం జరిగింది. కార్యక్రమంలో వేద ప్రచారకులు సుగ్గన శ్రీ రాములు, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య సలహాదారులు ఎమ్.ఎస్.కె ప్రభు, జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్, కామేశ్వర్‌రావు, జడ్జి క్రిష్ణమూర్తి, ఎన్జీఓస్‌కాలనీ సంఘ కార్యవర్గ సభ్యులు సుధా, ధనలక్ష్మి, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు, సి.హెచ్.వి.ఆర్.కె మూర్తిలు పాల్గొని ప్రవచన కర్త వేముల రాజేశ్వర్‌రావును శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహ పడిపూజ

▶▶ పూజలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి

▶▶ మేకల అయ్యప్ప ఆధ్వర్యంలో అయ్యప్ప మహపడిపూజ ▶▶ మేకల భార్గవరాం, మేకల జగపతి బాబుల అధ్వర్యంలో భక్తులకు అన్నదానం ▶▶ చామకూర మల్లారెడ్డి , చామకూర మహేందర్‌రెడ్డిలకు స్వామివారి పూలమాళలు వేసి సన్మానించిన అయ్యప్ప





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాజీనగర్‌లోని బృందావన్‌కాలనిలోని మేయర్ మేకల కావ్య నివాసంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్ప ఆధ్వర్యంలో గురువారం ఉదయం శ్రీఅయ్యప్పస్వామి మహ పడిపూజను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అయ్యప్ప స్వామి ప్రతిమను ప్రతిష్టించి పూజలు చేశారు. మేయర్ నివాసంలో జరిగిన అయ్యప్ప మహ పడిపూజకు మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి,కార్పోరేటర్లు మునిగాల సతీష్ కుమార్, గొడుగు వేణుముదిరాజ్, సంగారెడ్డి శారధమనోధర్‌రెడ్డి, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, బింగి లావణ్య సతీష్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. జవహర్‌నగర్‌లోని అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఇంచార్జి మహేందర్‌రెడ్డిలకు స్వామి వారి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు మేకల అయ్యప్ప. అనంతరం మేకల భార్గవరాం, మేకల జగపతి బాబుల అధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈపడిపూజలో కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, నాయకులు పిన్నోజు సుధాకర్‌చారి, బల్లి శ్రీనివాస్, పాము భాస్కర్, సిద్దులుయాదవ్, మేకల రాజు, గున్న సంధ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గురువారం శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు సెంటర్లను స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకం, గృహలక్ష్మి పథకం, చేయూత పథకలాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా రాష్ట్ర డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అభయహస్తంలో భాగంగా దరఖాస్తులు స్వీరణ జురుగుతుందని ప్రతిఒక్కరు ధరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని ప్రజలకు వివరించారు. అలాగే డివిజన్ పరిధిలోని ఉన్న సెంటర్లు రామారావు నగర్, పర్వత్‌నగర్, వి.వి నగర్ వార్డుకార్యాలయంలో ఆమె సందర్శించి తాగు నీరు, వృద్ధులకు వీల్ చైర్‌లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, చాంద్‌సాబ్, రవీందర్‌రెడ్డి, వెంకట యాదవ్, వెంకటరమణ, రేవతి, ఫేస్‌టు లక్ష్మి, బి.లక్ష్మి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 2023 రాచకొండ వార్షిక క్రైమ్ రిపోర్టు విడుదల




హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రైమ్ రిపోర్ట్ను కమిషనర్ ఆఫ్ పోలీస్ జీ.సుధీర్ బాబు విడుదల చేశారు. నాగోల్ లోని దేవకి కన్వెన్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమిషనరేట్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ అని, ఈ కమిషనరేట్ పరిధిని అర్బన్, సేమి అర్బన్, రూలర్ అని 3 ప్రాంతాలుగా విభజించి పర్యవేక్షిస్తున్నామన్నారు. పేకాట, దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఆటోమొబైల్ దొంగతనం, ఇండ్లలో దొంగతనం, మర్డర్స్ కిడ్నాపింగ్, రేప్, గృాహిహ హింస లాంటి అన్ని కేసుల్లో గత సంవత్సర 25,815 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఈ సంవత్సరం 27,586 కేసులు 6.86% పెరిగాయని తెలిపారు. 2022లో సైబర్ క్రైమ్ నేరాలు 2049 కాగా, 2023కు 2,562 అంటే 25 శాతానికి పెరిగాయి. డ్రగ్స్ కేసులో 282 కేసులు నమోదు కాగా, 698 మందిని అరెస్టు చేసి 12 మంది పై పీడీ యాక్ట్ వేసినట్లు వివరించారు. అక్రమ రవాణాలు 58 కేసులు నమోదు కాగా, 163 మంది అరెస్టు చేసి 6గురిపై పీడీ యాక్ట్ నమోదు చేశామని, పేకాట జూదం యాక్ట్ 188 కేసులు నమోదు కాగా, 972 మందిని అరెస్టు చేశారని కొన్ని ప్రత్యేకమైన కేసెస్ లో కన్విక్షన్స్ వున్నాయని, జీవిత ఖైదీలో 20, పది ఏండ్ల శిక్షకు 9, ఐదు ఏండ్ల శిక్షకు 18, మూడు ఏండ్ల శిక్షకు 19, సంవత్సరం శిక్షకు 32 కన్విక్షన్స్ మార్పులు ఏర్పడ్డాయన్నారు. ముగించిన కేస్ లు 8524 కాగా, దోషిగా తేలిన కేసులు 5241, నేరారోపణలు 62శాతానికి పెరిగాయని మొత్తం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 36,126 కేసులు నమోదు కాగా, 75% పరిష్కరించామని, 61% కేసుల్లో శిక్షలు ఖరారయ్యాయని తెలిపారు. టెక్నాలజీ కమ్యూనికేషన్ సహకారంతో కేసులు పరిష్కారం సులభం అవుతుందని, చైన్ స్నాచింగ్, అత్యాచారం, సాధారణ దోపిడీ కేసులు గతేదాడి కంటే ఇప్పుడు తగ్గాయని, గతేడాది 27,664 కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. లెక్కించబడని డబ్బు, తెలంగాణ జూదం ఆక్ట్, ఎలక్షన్ సంబంధించిన కిట్లు, లక్కీ డ్రా, చైన్ స్నాచింగ్ ఇతర కేసులకు కలిపి రూ.9 కోట్ల 16 లక్షల 25 వేల 73ల నగదు పట్టుకున్నామన్నారు. ట్రాఫిక్ సంబంధించిన కేసుల్లో ఓవర్ స్పీడ్, సెల్ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్, వితౌట్ హెల్మెట్, ఇర్రెగ్యులర్ నెంబర్ ప్లేట్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, నో ఎంట్రీ, వితౌట్ డ్రైవింగ్ లైసెన్స్, సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో గతేడాది కంటే 47.61% పెరిగాయని చెప్పారు. ఈ సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బి.సాయి శ్రీతో పలు డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీ, ట్రాఫిక్, డీసీపీ అడ్మిన్/వెల్ఫేర్, ఏసీపీ రోడ్స్ అండ్ సేఫ్టీ సీసీఎస్ ఎల్బీనగర్, సీసీఎస్ మల్కాజ్గిరి, సీసీఎస్ భువనగిరి, తదితర పోలీసు విభాగ అధికారులు, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని సీఐలు, డీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడండి : మాగంటి గోపీనాథ్

## దళారులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచన




రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. దరకాస్తు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాపాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు దరకాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం గురువారం ప్రారంభించింది. ఈ మేరకు ఎర్రగడ్డ మరియు రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని బస్తీలలో ఏర్పాటు చేసిన అభయహస్తం కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా దరకాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షోమ ఫలాలు ఉచితంగా అందజేయడానికి ప్రభుత్వం అన్నిచర్యలు తాసుకుంటుందని తెలుపుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ మీ అవసరాన్ని అసరగా చేసుకొని దళారులు మోసం చేయడానికి ముందుంటారు. అలాంటి వారి మాటలు నమ్మవద్దని మీకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ స్పెషల్ ఆఫీసర్ శైలజ, డిప్యూటీ కమీషనర్ ఇస్లావత్ సేవా నాయక్, జీహెచ్ఎంసీ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు నజీర్, లియాకత్‌అలీ, ఘని, ఫయాజ్, బషీర్, రవి, చోటు, రఘు, విజయ్ గౌడ్, నందు నాయక్, రమేష్ , వెంకటేష్ గౌడ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# సెర్వింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిస్సహాయకులకు దుప్పట్లను పంపినీ చేసిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ప్రాంతానికి చెందిన సెర్వింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపికులు కోనేటి శ్వేత శ్రీ (పింకి) ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరిధిలో రోడ్లపై నిద్రించే వృద్ధులు, అసహాయులకు ఉచితంగా దుప్పట్లు పంపినీ చేసే కార్యక్రమం బుధవారం అర్ధరాత్రి జరిగింది. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చిలకలగూడా, బోయిగూడా, పద్మారావు నగర్ తదితర ప్రాంతాల్లో వంద మంది అసహయులకు దుప్పట్లు, మాస్కులు, ఆమార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకొనేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే గా పద్మారావు గౌడ్ హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని తమ ఫౌండేషన్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఫౌండర్, ప్రెసిడెంట్ కోనేటి శ్వేత శ్రీ (పింకి) ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్పొరేటర్ సామల హేమ, ఫౌండేషన్ ప్రతినిధులు సంగీత, పవిత్ర, అర్చన, వరుణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు సీ.ఎం.టి.సి బిల్డింగ్ గ్రీన్ వ్యాలీ కాలనీ బంజారాహిల్స్ లో ప్రజా పాలన సెంటర్ను ప్రారంభించి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జ్ గౌరవనీయులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు కార్యక్రమంలో శ్రీమతి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి గారు (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం), ఖైరతాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ వెంకటేష్ ధాత్రి గారు పాల్గొన్నారు.పి జె ఆర్ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ,కాల్వ సుజాత, రోహిన్ రెడ్డి, చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్ గారితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## దివంగత జస్టిస్ కొండా మాధవ రెడ్డి జీవితం

# యువతరానికి స్ఫూర్తిదాయకం

### ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : దివంగత జస్టిస్ కొండా మాధవ రెడ్డి జీవితం యువతరానికి స్ఫూర్తిదాయకమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ తెలిపారు. దివంగత జస్టిస్ కొండా మాధవరెడ్డి 100వ జయంతిని పురస్కరించుకొని, ఆయన గౌరవార్థం ప్రత్యేక పోస్టల్ కవర్ ను హైదరాబాద్‌లోని గగన్‌మహల్‌లో ఏవీ కళాశాలలో బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి గౌరవ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ మాట్లాడుతూ కొండా మాధవరెడ్డి ఆంధ్రప్రదేశ్, ముంబై హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తిగా, మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేశారన్నారు. ఆయన్ను ఎప్పుడూ కలిసే లేదా చూసే అదృష్టం లభించలేదన్నారు. కానీ, ఆయన గురించి బాగా తెలుసన్నారు. న్యాయ, విద్యా వ్యవస్థకు శాశ్వతమైన



కృషి చేసిన దూరదృష్టి కలిగిన వ్యక్తి అన్నారు. మృదుస్వభావి, ఆలోచనాపరుడని పేర్కొన్నారు. విలువలతో జీవించాలి, విలువలను సృష్టించాలని పేర్కొన్నారు. ఆయన ఏదైతే నమ్మారో దానిని తూచా తప్పకుండా పాటించారన్నారు. అనేక విద్యా, సామాజిక, సాంస్కృతిక సంస్థలను స్థాపించారని తెలిపారు. ఆయన తన కంటే ముందు ఉన్నవారి నుంచి ప్రేరణ పొందారన్నారు. యువ న్యాయవాదులు పూర్తి సామర్థ్యంతో పని చేసేలా ప్రోత్సహించారన్నారు. న్యాయ వ్యవస్థతో ఉన్న అనుబంధం కారణంగానే కాకుండా తన మూలాలను మరచిపోని వ్యక్తిగా నిలిచారన్నారు. ఆయన తన స్వగ్రామమైన ధర్మసాగర్‌లోనే చివరి వరకు సాగు చేస్తూనే ఉన్నారన్నారు. వాయిస్ లేని వారికి ఒక వాయిస్ గా ఉన్నారని తెలిపారు. సేవ, న్యాయం, కరుణ.. ఇవి సమగ్ర సమాజం, శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. భారతదేశం పురోగతిని ప్రపంచం చూస్తోందన్నారు. దీని ఫలితాలు మానవాళిలో ఆరో వంతు జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక, లెజిస్లేచర్ ప్రశంసనీయంగా పని చేస్తున్నాయన్నారు. దశాబ్ద కాలంగా న్యాయవ్యవస్థలో గణనీయమైన పురోగతి సాధించబడిందని తెలిపారు. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ద్వారా డిజిటలైజేషన్ తో పారదర్శకత, యాక్సెసిబిలిటీని మెరుగుపడిందన్నారు. ఇది పెండింగ్ కేసుల తగ్గుదలకు దారితీసిందని తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని

# కార్వాన్‌లో పార్టీ పతాకాన్ని ఎగురవేసిన మధు యాష్కీ గౌడ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంకోసం తమ ప్రాణాలనుసైతం త్యాగం చేసిన ఘనత కేవలం గాంధీ కుటుంబానికే చెందుతుందని,కాంగ్రెస్ పార్టీ నాటినుంచి నేటివరకు బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే పార్టీ కావడంవల్లనే,ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యంను కోరుకున్నందుకే, కాంగ్రెస్ పార్టీకే ఓటువేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఎంతో సహకారం అందించారని టి.పి.సి.సి. ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కార్వాన్ డివిజన్‌లోని తాలీమ్ అమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మధు యాస్కీ గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రజలందరు తిరిగి ఇందిరమ్మ రాజ్యంను కోరుతున్నారని,వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దేశ ప్రజలు పట్టంకట్టేందుకు ఉత్సాహన్ని చూపుతున్నారని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రవేశపెట్టి,ఈ పథకాన్ని వంద రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. బి.ఆర్.ఎస్. పాలించిన తొమ్మిదిన్నర ఏళ్ళ పాలన కె.సి.ఆర్. కుటుంబం నియంత పాలన ను కొనసాగించడంతో, రాష్ట్ర ప్రజలు బి.ఆర్.ఎస్.పార్టీకి తగిన గుణపాఠం నేర్పించి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంను కోరుకున్నందుకే, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,తమ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని పథకాలను సకాలంలో పూర్తిగా అర్హులైన నిరుపేదలందరికి అందించి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి తీసుకెళ్ళుతామని,ప్రస్తుతం బి.ఆర్.ఎస్.పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పులపాలుఅయిందని,రాష్ట్ర ప్రజలుసైతం బి.ఆర్.ఎస్.పాలనపట్ల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హజ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ,ఈ కార్యక్రమానికి



విచ్చేసిన ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్‌ను ప్రత్యేకంగా ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ "ఏ"బ్లాక్ అధ్యక్షులు నాగం వేణుగౌడ్, "బి" బ్లాకు అధ్యక్షులు పర్వేజ్ షేఖ్,సీనియర్ నేతలు జె. రవీందర్,శోభ పాండే,అంజద్ ఖాన్,కావూరి వేంకటేష్,అబ్దుల్ హఫీజ్,కె. అజయ్ డివిజన్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్,రషీద్,జగన్ గౌడ్,వినోద్ చౌగ్లే,దర్శన్,మక్బూల్ అల్ హజ్రీ,ఖాజా సైఫుద్దీన్ నవాజ్,వి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన దరఖాస్తుల స్వీకరణను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిశీలించారు.

గురువారం ఉదయం మన్సూరాబాద్ డివిజన్లో చంద్రపురి కాలనీ సంక్షేమ భవనం, వార్డ్ కార్యాలయం జడ్జస్ కాలనీ, వినాయక్ నగర్ హయత్ నగర్, హయత్ నగర్ ఎంఆర్వో కార్యాలయంలోని శక్తి భవనం ఏర్పాటు చేసిన కేంద్రాలను కార్పొరేటర్ పరిశీలించి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గ్యారంటీల పథకాలు మహాలక్ష్మి, గృహలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి పథకాలను డివిజన్ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

### హయత్ నగర్, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరిస్తున్న దరఖాస్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీల పథకాలకు సంబంధించి డివిజన్లో ఏర్పాటుచేసిన దరఖాస్తు కేంద్రాలను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు సంబంధించి దరఖాస్తు కేంద్రాల వద్దకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు.. అప్లికేషన్ కేంద్రాల వద్ద సరిపడా అప్లికేషన్ ఫామ్ లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇకపై సరిపడా అప్లికేషన్ ఫామ్ లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పీవో బలరాం ను ఆదేశించారు. హయత్ నగర్ డివిజన్లో హయత్ నగర్ వార్డు కార్యాలయం, కమలానగర్ కమ్యూనిటీ హాల్, రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్, డిఫెన్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొత్తం నాలుగు దరఖాస్తు సెంటర్లో ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరు వారి సమీప కేంద్రాల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.




## ఆరు గ్యారంటీల పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

- ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసమే ప్రజాపాలన
- వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల చేత ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాలకు దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ సందర్శించి పథకాల గురించి ప్రజలకు వివరించారు. డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ వార్డ్ కార్యాలయం, వనస్థలిపురం యోగా సెంటర్, శ్రీనివాసపురం కాలనీ కమ్యూనిటీ హాల్, ప్రశాంత్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లను కుట్ల నర్సింహ్మా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ఏ వర్గానికి, ఒక వ్యక్తికి సంబందించినవి కాదని, రాష్ట్రాన్ని సంపదను ప్రజలకు అంకితం చేసే ప్రజా ప్రభుత్వం అన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీలు అందించాలి
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అద్యక్షులు కౌలె జగన్నాదం సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. దరఖాస్తులు అందజేయడంతో పాటు స్వీకరించే విషయంలో సిబ్బంది ప్రజలపై అసహనం వ్యక్తం చేయకుండా ఓపికతో అన్ని వివరాలు తెలియజేయాలని, ప్రజలు కూడా అన్నింటి విషయంలో తొందరపడకుండా క్యూలైన్లలో వెళ్లి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ కాలనీలోని కౌంటర్‌ను సందర్శించిన జగన్నాదం పథకాలకు సంబందించిన విషయాలను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరు గ్యారంటీలు అర్హులైన వారందరికి అందే విధంగా చూడాలని అవసరమైతె దరఖాస్తులు అందించే సమాయాన్ని పెంచాలని ఆయన కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు చేర్చుదాం

- రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం
- కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాన ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చిందని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్న ఆయన రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు తీసుకెళ్లి రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాలని కోరారు. రాహుల్‌గాంధీ త్వరలో చేపట్టబోయే భారత్ జోడో యాత్రను విజయవంతంగా చేపట్టాలని, ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందిచాలనికోరారు. భారత జాతీయ కాంగ్రెస్139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతు ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజల్లో జాతీయభావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన పార్టీ కాంగ్రెస్‌అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినకొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని, ఒక వైపు ప్రజల కనీస అవసరాలు తీర్చడం, మరో వైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరువలేరన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం నిస్వార్థసేవలతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తున్నామని ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్‌రెడ్డి గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ విజయం... సింగరేణి కార్మికులకు అంకితం

**ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎండి. యూసఫ్, ఎస్. బాలరాజ్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్: సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సింగరేణి కార్మికుల మనస్సాక్షిని ప్రతిబింబిస్తుందని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎండి. యూసఫ్, ఎస్. బాలరాజ్ లు పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్‌లో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న యూనియన్ లను తిరస్కరించి, ఏఐటీయూసీ కు గెలిపించినందుకు సింగరేణి కార్మికులకు కృా ఎతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించిన సందర్భంగా హిమాయత్ నగర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం, సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద గురువారం ఏఐటీయూసీ నేతలు, కార్యకర్తలు, కార్మికులు బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎండి. యూసఫ్ మాట్లాడుతూ బొగ్గు గనుల్లో కార్మికులు పడుతున్న కష్టాలు భరించలేనివని, బూర్జువా యూనియన్ ల కార్మిక వ్యతిరేక వైఖరి కారణంగా వాటిని తిరస్కరించి తమకు నిజమైన పోరాట శక్తి ఏఐటీయూసీయేనని గుర్తించి ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను గెలిపించారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా గుర్తింపు పొందిన సంఘం ప్రభుత్వాలకు, యాజమాన్యానికి తొత్తులుగా మారి, కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని అయన విమర్శించారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతరేకంగా దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ పెద్దఎత్తున పోరాటాలు చేస్తుందని అయన గుర్తు చేసారు. పనిభారం మరియు ప్రతీకార చర్యలతో సహా అనేక అసమానతలను ఎదుర్కొంటున్న సింగరేణి కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉంటుందని ఏం.డి. యూసఫ్ భరోసా ఇచ్చారు. ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ కార్మికులకు మెరుగైన పని




పరిస్థితులు, వేతనాలు, సామాజిక భద్రత కల్పించడం, గనుల ప్రైవేటీకరణ కు వ్యతరేకంగా ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందన్న విశ్వాసంతో సింగరేణి కార్మికులు ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు విజయాన్ని అందించారని తెలిపారు. సింగరేణి బొగ్గు గని కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి మరియు గని కార్మికుల హక్కులు మరియు సంక్షేమానికి ఏఐటీయూసీ గట్టిగా కృాఎషి చేస్తుందని చెప్పారు. గనుల ప్రైవేటీకరణపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని ఎస్. బాలరాజ్ హెచ్చరించారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఏం. నరసింహ మాట్లాడుతూ ఏఐటీయూసీ గని కార్మికుల సమస్యలను వాస్తవికంగా పరిష్కరించేందుకు కృా ఎషి చేస్తుందని అన్నారు. సింగరేణిలో శ్రమ దోపిడీ తారాస్థాయికి చేరుకుందని దీనితోపాటు సింగరేణి ప్రైవేటీకరణతో ఉద్యోగ భద్రత పోతుందని కార్మికులు ఆందోళన చెందుతున్నారని అయన తెలిపారు. ప్రైవేట్ చేతుల్లో బొగ్గు గనులను అప్పగించే విధానాన్ని ఏఐటీయూసీ అడ్డుకుంటుందని, గని కార్మికుల ఉద్యోగ భద్రత కోసం బలమైన పోరాటాలు నిర్వహిస్తుందని ఏం. నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులూ ఉజ్జిని రత్నాకర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న గౌడ్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి. నరసింహ రెడ్డి, వెంకటరాజం, సివిల్ సప్లైస్ హమాలీస్ యూనియన్ ఉపాధ్యక్షులు జక్రయ్య, నరసింహ, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. వెంకటయ్య, ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. జంగయ్య, నేతలు ఏ. బిక్షపతి యాదవ్, ఎస్.కె. లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు టీచర్ల సమస్యలపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు వినతి

**వినతి పత్రం అందజేసిన టిపి టిఎల్ఎస్ రాష్ట్ర నేతలు**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రైవేటు టీచర్ల సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి , ఐఏఎస్ , బి వెంకటేశంకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ సమితి (టిపి టీ ఎల్ ఎస్ )రాష్ట్ర అధ్యక్షులు కొండా రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే . వెంకటేశ్వర్లు గౌడ్ లు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్ భవనంలోని తన కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు చేపట్టినందుకు పూల బొకేను అందజేసి ,శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని ప్రైవేటు టీచర్ల సమస్యలను వివరించారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు స్కూళ్లలో పనిచేస్తున్న రెండున్నర లక్షల మంది టీచర్లకు ఉద్యోగ భద్రత లేదని తెలిపారు. వీరి సంక్షేమం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండటంతో, యాజమాన్యాలు సరైన వేతనాలు అందించడం లేదని అన్నారు .పాఠశాలల సమయపాలన ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా ఉండేలా చూడాలని తెలిపారు. సెలవు దినాలలో ప్రైవేటు టీచర్లతో పని చేయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. టీచర్లతో బోధనేతర పనులు చేయించడం నేరంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. టీచర్ల పిల్లలకు ఉచితంగా విద్యను అందించేలా యాజమాన్యాలను ఒప్పించాలని, కార్మిక చట్టాలను ప్రైవేటు టీచర్లకు వర్తించేలా చూడాలని తెలిపారు.



ఈ సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రితో మాట్లాడి తమ నిర్ణయం వెల్లడిస్తామని ముఖ్య కార్యదర్శి తెలిపినట్లు రాష్ట్ర అధ్యక్షులు కొండ రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గెట్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సుంకర వీరేందర్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపత్, కార్యదర్శి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**ఆరు గ్యారెంటీ పథకాలను ప్రారంభించిన పులిపాటి రాజేష్ కుమార్**



చార్మినార్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా దూద్ బౌలి డివిజన్ అధ్యక్షులు భాను చందర్ యాదవ్ ఆధ్వర్యంలో దూద్ బౌలి చౌరస్తా లో సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బహదూర్పురా నియోజకవర్గం ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి కాంగ్రెస్ తీసుకొస్తున్న ఆరు గ్యారెంటీయుల పథకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ 2 దఫాలుగా అధికారంలో రాలేదాని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం చాల సంతోషకరం అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 100 రోజులలో ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. తమ తమ దగ్గర్లో ఉన్న ప్రజా పాలనా కౌంటర్ లలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులూ సయెద్ షా ముజాహిద్, ఇక్బాల్, జబ్బార్, అబెద్ అలీ, జాబెర్, హరి బాబు, రాజు, సుమంత్, అథర్ కృాఎష్ణ, సంతోష్, తదితరాలు పాల్గొన్నారు.



# ముగిసిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి

**15వ వార్షికోత్సవ మండల పూజా మహోత్సవాలు**

బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజ కవర్గం, బోరబండడివిజన్‌లోని, మల్లన్న స్వామి ప్రాంగణం, ఎన్‌ఆర్‌ఆర్‌పురం, సైట్-2లో 15వ వార్షికోత్సవ మండల పూజా మహోత్సవాలు ఘనం గా నిర్వహించారు. చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని ఊరేగింపు కార్య క్రమలో భాగంగా మార్కెట్ సెంటర్ నుంచి హాజీమ స్తాన్ స్వీట్ సెంటర్ వరకు ఊరేగింపుగా స్వామివా రని సుందరీకరణతో అలంకరించి ఊరేగించారు. చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకుని భగవంతుని కృపాకటాక్షములు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు జి.లక్ష్మన్‌గౌడ్ మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతతచేకూరడమే కాకుండా విఘ్నాలు లేకుండా చేపట్టిన ప్రతి కార్యం ఫలవంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ గుప్త, గోపాల్‌కృష్ణ, సురేష్ పూజారి, ప్రవీణ్ పూజారి, బాలకృష్ణ, కాశీరావు, విజయ్, సత్యనారాయణ, తివారి, నాగరాజు, అంజయ్య, సంజీవ రెడ్డి, అప్పారావు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పేదల కోసం పనిచేసిన పార్టీ కాంగ్రెస్

**● తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6 గ్యారెంటీలు ప్రజలకు అందేలా చూద్దాం: జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదల కోసం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి,లింగంపల్లి,చందనగర్,మియపూర్, హైదరనగర్,హాఫీజ్ పెట్,మాదాపూర్ డివిజన్ పరిధిలోని బస్తి,కాలనీలలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీకి ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర ఉందన్నారు. దేశంలో ఎలాంటి రాజకీయ పార్టీలు లేని పరిస్థితులలో నెహ్రూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఇందిరాగాంధీ హయాంలో ప్రభుత్వ భూములను పేదలకు పంచి, పట్టాలు అందజేశారన్నారు. ప్రైవేటు బ్యాంకులను వాణిజ్య బ్యాంకులుగా చేసి, రైతులకు రుణాలను అందించి ఆదుకోవడం జరిగిందన్నారు. పేదలకోసం పాటుపడింది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని జగదీశ్వర్ గౌడ్ అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృాఎషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు.రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతంగా చేపట్టాలని,ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్: ప్రజా పాలన ద్వారా 6 గ్యారంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా ఆరు గ్యారెంటీ పథకాలను అందజేస్తున్నామని కె.యం.ప్రతాప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప సంకల్పంతో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు, కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్, గాజులరామారం సర్కిల్ 26 డిప్యూటీ కమిషనర్ ఆర్పీల నిర్లక్ష్యం వల్ల, అర్హులైన పేద ప్రజలకు అందకుండా దూరం చేస్తున్నారన్నారు రంగారెడ్డి జిల్ల మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ ఆరోపించారు. శాసనసభ ఎన్నికలు జరిగి నెల రోజులు గడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటాన్ని డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ లో పెట్టలేదన్నారు.

# అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ సరఫరా నిందితుల అరెస్టు

### అరెస్ట్ చేసిన సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురు అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు ఏడు లక్షల మేరకు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాకు చెందిన అనూప్ నవ్‌నాథ్ సోనావానే (32),పూనే వాఘోలలోని రాస్‌వానీ కాలేజీ ప్రాంతానికి చెందిన కిరణ్ గంగాధర బొమ్మలే (28),పూనే విశ్‌రాంత్‌వాడిలోని ధనూరి ప్రాంతానికి చెందిన వివేక్ రాజేష్ వాగ్మారే (19)లు స్నేహితులు. అనూప్ సోనావాలే మెకానికల్ ఇంజినీర్ అయినప్పటికి, ఎం.డి.ఎం.ఏ. కొనుగోలు చేసి,వివిధ ప్రాంతాలకు డ్రగ్స్‌ను సరఫరా చేసేవాడు. 2020లో వ్యాపారంలో తీవ్ర నష్టం వాటిల్లడంతో అప్పులు పెరిగిపోయాయి. దీంతో సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు ఓ పథకాన్ని రచించాడని డి.సి.పి.పవార్‌తెలిపారు. ఎం.డి.ఎం.ఏ.డ్రగ్‌ను సరఫరా చేసేందుకుగాను రూ.2,000లకు గ్రామ్ కొనుగోలుచేసి,తనకు తెలిసిన వారికి రూ.5నుంచి ఆరు వేల రూపాయలవరకు అమ్మేవాడన్నారు.



2022లో ఇతను హెచ్ఎన్ఈడబ్ల్యు కింద జైలు జీవితాన్ని గడిపినాడని, జైలునుంచి విడుదల అయిన తర్వాతకూడ ఇతనిలో ఏలాంటి మార్పు రాకపోవడంతో తిరిగి ఇదే వ్యాపారాన్ని కొనసాగిస్తుండేవాడని ఆయన చెప్పారు. నిందితుడు అనూప్ నవ్‌నత్ తన వ్యాపారాన్ని హైదరాబాద్,పూనె నగరాల్లో కిరణ్‌తోపాటు మరో ముగ్గురితోకల్సి మహారాష్ట్రలోని ముఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు క్రిమినల్ కేసుల్లో పాత్ర ఉందని, అక్రమంగా డ్రగ్స్ దందాను కొనసాగిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, వలపన్ని సెక్రెటరియేట్ పోలీసుల సహకారంతో ముగ్గురిని పట్టుకుని,ఈ ముగ్గురినుంచి 52 గ్రాముల ఎం.డి.ఎం.ఏ. డ్రగ్, 30 గ్రాముల ఎం.డి.ఎం.ఏ.డ్రగ్,20 గ్రాముల ఎం.డి.ఎం.ఏ. డ్రగ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు,ఎం.డి.ఎం.ఏ.ను సరఫరా చేస్తున్న ఈస్ట్ ముంబాయికి చెందిన జోఈ జాక్ పరారీలో ఉన్నట్లు,అతనికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు డి.సి.పి. పవార్ తెలిపారు.

ఈ కేసు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. డి. శ్రీబాల పర్యవేక్షణలో అదనపు డి.సి.పి. ఏ.వి.ఆర్.నర్సింహారావు ఆధ్వర్యంలో,ఏ.సి.పి. గాంధీనగర్ డివిజన్ కె.రవికుమార్,ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు,డి. దేబోరా,సెక్రెటరియేట్ పి.ఎస్. నుంచి డి.ఐ. ఎన్. రామకృష్ణ, ఎస్.ఐ.ఎం. అనంతచారి,పి. సాయిరామ్,సయ్యద్ అబ్దుల్లా,సెక్రెటరియేట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




### సే నో టు డ్రగ్ క్యాంపెయిన్‌ను లాంఛనంగా ప్రారంభించిన
## నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగరానికి చెందిన ప్రిమియర్ మెడికల్ ఇనిస్టిట్యూట్ షాదాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, డా. వి.ఆర్.కె. ఉమెన్స్ మెడికల్ కాలేజీ,ఆయాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆన్ గోయింగ్ పల్‌సేషన్-2023 వార్షిక కల్చరల్,లిటెరరీ,సోషల్,ఫుడ్ ఫెస్టివల్‌ల అనే అంశంపై గురువారం బండ్లగూడ జాగీర్ ఆరె మైసమ్మ దేవాలయం సమీపంలోగల షాదాన్ మెడికల్ సైన్సెస్ కళాశాల ప్రాంగణంలో "సే నో టు డ్రగ్ క్యాంపెయిన్" కార్యక్రమాన్ని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. రెండు కిలోమీటర్ల ర్యాలీ మొదట షాదాన్ కళాశాలనుంచి ప్రారంభం అయి,పీరంచెరువునుంచి టి.ఎస్.పి.ఏ.జంక్షన్‌వరకు సుమారు 2000లమంది మెడికల్ విద్యార్థిని,విద్యార్థులు, డాక్టర్లు,మెడికల్ టీచింగ్ సిబ్బంది కల్సి ర్యాలీగా పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యు.పి. అదనపు డి.జి. డా.బి.డి. పౌల్సన్,ఇండియా అరబ్ ఫ్రెండ్‌షిప్ ఫౌండేషన్ అధ్యక్షులు జాబేర్ పటేల్,ఆథీఖ్ సిద్దిఖీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి
## స్వాగతం పలికిన భూపతిరెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్: ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

### పేద ప్రజలకు సంక్షేమ పథకాలు : హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అమలులో భాగంగా ప్రజాపాలనా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను అందజేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ ఆదర్శ్ నగర్, 128 డివిజన్ చింతల్ 1 డివిజన్ సూరారం కాలనీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగావిచ్చేసిప్రజాపాలనా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ఈ నెల వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోగలరని జిల్లా చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ బి.ర్.మధుసూదన్ రావు గారు పిలువునిచ్చారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్, వివాహ, కుటుంబ, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ తో పటు మరియు ప్రజా ఉపయోగ కేసులు టెలిఫోన్, ఎలక్ట్రిసిటీ వంటి తదితర కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొని పెండింగ్ లో వున్నా వాటిని రాజి కుదుర్చుకునేందుకు ఇది చక్కటి అవకాశమని పేరుకొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్: అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. గురువారం 132- జీడిమెట్ల డివిజన్ గాయత్రి నగర్ వార్డ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద సందర్శించి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ధరఖాస్తుదారులు అర్హులైన ప్రతీ ఒక్క సంక్షేమ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డివ్యూటీ కమిషనర్లు మల్లయ్య, నాగరాణి, 132 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, గుమ్మడి మధుసూధన్ రాజు, ఎల్లా గౌడ్, జ్ఞానేశ్వర్, మల్లేష్, విజయ హరీష్, నదీమ్ రాయ్, ఏసు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుషాయిగూడలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏఐసీసీ పిలుపుతో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ఆదేశల అనుసారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సూచన మేరకు వేడుకలను నిర్వహించారు.చెర్లపల్లి డివిజన్ల లో కుషాయిగూడ బస్సు స్టాప్ వద్ద జండ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సంద్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి గారు జండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి గారు ,అంజి రెడ్డి గారు ,జలగం వెంకటేష్ గారు ,సీత రామ్ రెడ్డి గారు ,పోచయ్య గౌడ్ ,పెద్ది సీను గారు ,యాదగిరి గారు ,పెద్ది నాగరాజ్ గారు ,ప్రసాద్ గారు ,పాకాల రాజు గారు ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,అజీజ్ ,టిల్లు యాదవ్ ,లింగం ,విట్టాల్ నాయక్ ,ప్రవీణ్ ,అనిల్ ,నాగశేషు ,పూర్ణ రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## హుడా సాయి కాలనీలో తన్వీ దవాఖాన ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని హుడా సాయి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తన్వీ హాస్పిట్ ను స్థానిక డివి జన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురు వారం ప్రారంభించారు.ఆయన మాట్లాడు హాస్పటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ వాసులకు అతి చెరువలో దవాఖాన ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేద, మధ్యతంగతి కుటుంబాలను దృాఎష్టిలో ఉంచుకొని ఫీజు పరిమితికి ఉండే విధంగా మంచి వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ ఇంద్ర నాయక్, సిబ్బంది డాక్టర్ రాజేందర్, హేమ, రమేష్, జీవన్ అన్న మిత్రబృాఎందం సభ్యుడు బద్ధం రవీందర్, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు సరికొండ సురేష్, వస్పరి వెంకటేష్, జనార్దన్, అరుణ్, బీజేవైఎం అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్నిగురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ యువజన అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు కె.శివకుమార్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జిలాని, పలు డివిజన్ల అధ్యక్షులు కిషోర్, అనిల్, నాయకులు లింగాల భాష గౌడ్, గుణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### పి. జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా
## నివాళి అర్పించిన విజయ రెడ్డి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, ఖైరతాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రజా బందు, కర్షక, శ్రామిక, కార్మిక, నాయకులు, కీర్తిశేషులు పి. జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళి అర్పించిన పీజేఆర్ కూతురు ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి విజయ రెడ్డి,కాంగస్ కార్యకర్తలు ,బస్తి నాయకులు మరియు పిజేఆర్ అభిమానులు.

## లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోండి

### ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్

సనత్‌నగర్, మేజర్‌న్యూస్: తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తోంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 30 వ తేదీన లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని ఎస్ఆర్ నగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పివి రామ్‌ప్రసాదరావు తెలిపారు. తెలంగాణ స్టేట్ లోక్ అదాలత్‌లో కాంప్రమైజ్ చేసుకొని కేసులు క్లోజ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ అనేది పెండింగ్‌లో ఉన్న సివిల్, మ్యాట్రిమోనియల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి వ్యవహారాలు తదితరమైనవి వ్యాజ్యానికి ముందు దశలో ఉన్నవి, న్యాయవాదుల పరస్పర అంగీకారానికి లోబడి సామరస్యంగా పరిష్కరించబడే ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానం. న్యాయ సేవా.దికార సంస్థ, స్థానిక పోలీసులు, ఫిర్యాదుదారులు ప్రతివాదులను గౌరవ న్యాయమూర్తి ముందు వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారం కోసం పాల్గొనవలసిందిగా ఫిర్యాదుదారులను, ప్రతివాదులను కోరారు. మీకు సహాయం చేయడానికి, సూచనలు అందించడానికి స్థానిక ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ ఉందని తెలిపారు. ఏమైనా ప్రశ్నలు ఉంటే దిగువ పేర్కొన్న నెంబర్లను సంప్రదించవచ్చని ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ పివి రామ్‌ప్రసాదరావు తెలిపారు. ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ : 8712661276, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సిఐ) : 87 12660499, అడిషనల్ ఇన్స్‌పెక్టర్ (డిఐ) : 8712661069, అడ్మిన్ ఎస్ఐ : 8712661076

